# కృష్ణా విశ్వవిద్యాలయం
# మచిలీపట్నం

**బి.ఎ, స్పెషల్ తెలుగు**

**మాదిరి ప్రశ్నా పత్రం**

**సెమిస్టర్ - 1**

సమయం : 3 గం॥ | మొత్తం మార్కులు : 75

**1. క్రింది వానిలో ఒక పద్యానికి సమగ్రవ్యాఖ్య రాయండి.** **8 మా**

i) ఎవ్వతెవీవు భీతహరిణేక్షణ ! యొంటి జరించెదోటలే
కిద్వన భూమి భూసురుడ నేం బ్రవరాఖ్యుడ ద్రోవ తప్పితిన్
గ్రొవ్వున నిన్నగాగ్రమునకున్ జనుదెంచి పురంబుఁ జేర నిం
కెవ్విధి గాంతుఁ ? దెల్పగదవే ! తెరువెద్ది ? శుభంబునీకగున్

ii) తను హృద్భాషల సఖ్యమున్, శ్రవణమున్ దాసత్వమున్ వందనా
ర్చనముల్ సేవయు నాత్మలో నెఱుకయున్ సంకీర్తనల్ చింతనం
బను నీ తొమ్మిది భక్తిమార్గముల సర్వాత్మున్ హరిన్ నమ్మి స
జ్జనుడై యుండుట భద్రమంచుఁ దల తున్ సత్యంబుదైత్యోత్తమా !

**2. క్రింది వానిలో ఒక పద్యాన్ని పాద భంగం లేకుండా పూరించండి.** **3 మా**

i) తాలిమి చేర్చు వారలును .......... భర్తకున్ !

ii) అంధేందూదయముల్ ............ సంసారముల్ !

**3. క్రింది వానిలో నాలుగింటిని సందర్భసహితంగా రాయండి.** 4 x 3 = 12

i) పాదయుగముతోడి పశువు గాక !

ii) నీ దారిద్ర్యమ పనయింతు ! జింతనపనయింపు

iii) తల్లిగల్గిన నేల తపసిగానిచ్చు

iv) బుద్ధిజాద్య జనితోన్మాదుల్ గదా శ్రోత్రియుల్

v) దైవకృతమునకిల న సాధ్యంబుగలదె !

vi) ఉన్నాడు లెస్స రాఘవుడు

**4. ఈ క్రింది వానిలో నాలుగింటికి సంగ్రహసమాధానాలు రాయండి.** 4 X 3 = 12

i) బెజ్జ మహాదేవి శివునికి చేసిన ఉపచారములను రాయండి.

ii) నాడీజంఘోపాఖ్యానం అందించే నీతి ఏమిటి ?

iii) హిరణ్యకశిపుడు చదువు గొప్పతనాన్ని తన కుమారునికేమని వివరించాడు ?

iv) తాను చదివిన శాస్త్రాల సారాన్ని రహస్యాన్ని ప్రహ్లాదుడు తండ్రికేమని నివేదించాడు ?

v) పాదలేపనం కరిగిపోయిన ప్రవరుడెలా బాధపడ్డాడు ?

vi) సీత తన శిరోరత్నాన్ని హనుమంతునికిస్తూ ఏమని పలికింది ?

**5. క్రింది వానిలో మూడింటికి వ్యాసరూప సమాధానాలు రాయండి.** 3 X 8 = 24

i) బెజ్జ మహాదేవి కథను వివరించండి.

ii) నాడీజంఘోపాఖ్యానాన్ని విశ్లేషణాత్మకంగా రాయండి.

iii) ప్రహ్లాద చరిత్రపై ఒక వ్యాసం వ్రాయండి.

iv) మీ పాఠ్యభాగమాధారంగా వరూధిని పాత్ర చిత్రాలు చేయండి.

v) అశోక వనంలో జానకి స్థితిని వివరించండి.

vi) ప్రహ్లాదచరిత్ర ఆధారంగా పోతన కవితారీతులను వివరించండి.

**6. I. క్రింది వానిలో నాల్గింటిని విడదీసి సంధి పేర్లు వ్రాయండి.** 4 X 1 = 4

i) సమ్మదమంద ii) అంబుజోదర iii) సురలందోలుట

iv) దుర్బాహ్మణుండు v) ముహుర్ముహుః vi) సిద్ధాపదేశము

**II. క్రింది వానిలో నాల్గింటికి విగ్రహ వాక్యాలు రాసి, సమాసం పేర్లు వ్రాయండి.** 4 X 1 = 4

i) నగమహత్త్వము ii) మహాబకము iii) మోహాంధుడు

iv) భీతహరిణేక్షణ v) ధనార్థి vi) సంసారజీమూతము

**III. ఈ క్రింది పద్యంలోని అలంకారాన్ని గుర్తించండి.** 1 X 4 = 4

" అనుదిన సంతోషణములు, జనితాశ్రమతాపదు ఖ సంశోషణముల్

తనయుల సంభాషణములు, జనకులకుం గర్ణయుగళ సద్భూషణముల్ "

**IV. క్రింది పద్యపాదాన్ని గణవిభజన చేసి, ఏ పద్య పాదమో తెలపండి.** 1 X 4 = 4

"నాకుంజూడగ ౘ బోధ్యమయ్యెది గదా నా తండ్రి యీ బుద్ధిదా"